గ్రామీణ మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదుగాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి ● నల్లగొండలో మినీ సరస్ ఫెయిర్ ప్రారంభం

మినీ సరస్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఫిబ్రవరి 4: గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యావార వేత్తలుగా ఎదుగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణమండపంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌హెచ్‌జీల ద్వారా తయారు చేసిన చేనేత, హస్త, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన(మినీ సరస్ ఫెయిర్)ను మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ కోసం అన్ని శాఖల నుంచి మద్దతు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో తొలి సారి డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా 'మినీ సరస్' ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను సోషల్ మీడియాతో పాటు అమేజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి వాటిల్లో కూడ ఉంచి విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సరస్ ఈ నెల 8వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకకు ఉంటుందని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ సంచాలకుడు కోటేశ్వర్‌రావు, పేదరిక నిర్మూలనా సంస్థ డైరెక్టర్ జాన్సన్, జీఎం కోటేశ్వర్‌రావు, డీఎఫ్‌ఓ రాజశేఖర్, ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, ఉపాధి కల్పన అధికారి కల్పన, డీఆర్‌డీఏ ఏపీడీ నర్సింహారావు, వివిధ శాఖల యంత్రాంగం, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మెడల్స్ గెలుచుకున్న క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా వాసుల ప్రతిభ

నీలగిరి, ఫిబ్రవరి 4: గత నెల 28 నుంచి ఈ నెల ఒకటో తేదీ వరకు కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025లో నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. వ్యక్తిగత 800 మీటర్ల పురుషుల, మహిళల విభాగంలో రెండు బంగారు పతకాలు, సిమ్మింగ్ పోటీల్లో రెండు బంగారు, రెండు వెండి పతకాలు, 1500 మీటర్లు మహిళా రన్నింగ్‌లో సిల్వర్, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో సిల్వర్, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో సిల్వర్, హాకీలో కాంస్య పతకాలు సాధించారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన క్రీడాకారులను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మంగళవారం తన కార్యాలయంలో అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐ హరిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌తో క్యాన్సర్‌కు దూరం

● ఐఎంఏ నకిరేకల్ అధ్యక్షుడు రఘునందన్

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్

నకిరేకల్, జనవరి 4 : హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ సర్‌విక్స్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుందని, 9 నుంచి 15 ఏండ్ల మధ్య బాల, బాలికలకు రెండు డోసులు ఇవ్వడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ కలుగుతుందని ఐఎంఏ నకిరేకల్ అధ్యక్షుడు రాపోలు రఘునందన్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ ఒబెస్ట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ, రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ జడ్పీహెచ్‌ఎస్‌లో గర్భకోశ ముఖ ద్వార క్యానర్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీరమ్ ఇనిస్టిట్యూట్ ఫార్మా, డాక్టర్ రాపోలు ఫౌండేషన్ సాయంతో పదోతరగతికి చెందిన 26 మంది బాలబాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేశారు. కార్యక్రమంలో ఎన్‌ఏఎల్‌ఓజీఎస్ అధ్యక్షులు రాపోలు మంజుల, కార్యదర్శి రాజేశ్వరీప్రవీణ్, ఉపాధ్యక్షులు వసంతకుమారి, విజయలక్ష్మి, లీలావతి, మాధవి, శ్రీదేవి, సుచరిత, అరుణాజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామరచర్ల పీహెచ్‌సీలో కేంద్రం బృందం సభ్యులు

దామరచర్ల పీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం

దామరచర్ల, ఫిబ్రవరి 4: జాతీయ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్‌కు చెందిన కేంద్ర బృందం మంగళవారం దామరచర్ల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు దామరచర్ల, కొండ్రపోల్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించినట్లు బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రీసెర్చ్ అధికారి కార్తీక్, డాక్యుమెంటేషన్ అధికారి దేవరావజ్ ఆరోగ్య సిబ్బందితో సమావేశమై మండలంలో గర్భిణులు, శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్ వంటి వాటిపై వివరాలు సేకరించారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గీతావాణి, మండల వైద్యాధికారి నాగేశ్వరరావు, సీహెచ్‌ఓ శ్రీను, హెచ్‌ఈ సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

వక్ఫ్‌బోర్డు ప్రతినిధిని నియమించాలని వినతి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ముస్లిం నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4: పట్టణంలోని సరాయే మీరాలం మసీదు కమిటీ పదవీకాలం ముగియడంతో దాని నిర్వహణ బాధ్యతలు వక్ఫ్‌బోర్డు చూస్తున్నదని, రంజాన్ ఉపవాసాల దృష్ట్యా ఏర్పాట్ల కోసం వక్ఫ్‌బోర్డు ప్రతినిధిని నియమించాలని కోరుతూ పలువురు ముస్లింలు మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మసీదు నిర్వహణకు బాధ్యులు లేక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మార్చి1 నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం కోసం తగిన ఏర్పాట్లు చేసేలా జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మసీదు కమిటీ మాజీ సభ్యులు ఎండీ. అస్లాం, ముతవల్లీ షేక్ అబ్దుల్లా, ఎంఏ సమీఖాద్రి, ఎండీ. ముజీబ్, ఆరిఫ్, జహంగీర్, మోహిద్, ఖాజా హమీదొద్దీన్, అయూబ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటవస్తువులు అందజేత

విద్యార్థులకు ఆటవస్తువులు అందిస్తున్న క్లబ్ బాధ్యులు

చిట్యాల, ఫిబ్రవరి 4 : లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు మంగళవారం రేపాల మదన్‌మోహన్ సహకారంతో ఆట వస్తువులను అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనగాం రవీందర్, రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, సభ్యులు పిచ్చయ్య, అశోక్‌రెడ్డి, నీలం రెడ్డి, పాటి మాధవరెడ్డి, పందిరి రమేశ్, వేణుగోపాల్‌రెడ్డి, పరమేశ్, రాజు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా.?

- తమ బిల్లులు చెల్లించాకే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి
- మాజీ సర్పంచుల డిమాండ్
- అసెంబ్లీకి వెళ్లకుండా పలువురు మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

కొండమల్లేపల్లి : పోలీసుల అదుపులో ఉన్న మాజీ సర్పంచులు

అనుముల శ్రీనివాస్‌రెడ్డిని అరెస్ట్ చేసిన మిర్యాలగూడ పోలీసులు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 4: గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తు మాజీ సర్పంచులు చలో అసెంబ్లీకి పిలుపునివ్వడంతో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు మాజీ సర్పంచులను వారి ఇండ్లవద్దే ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతు తాము అప్పులు తెచ్చి పనులు చేశామని, వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించాలని సంవత్సర కాలంగా అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమకు రావాల్సిన నిధులు అడిగితే అరెస్ట్ చేయడం దారుణమన్నారు. సంవత్సరంన్నర క్రితం పనులు చేసి వడ్డీలు కట్టలేక, చేసిన అప్పులు తీరక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేసిన పనులకు బిల్లులు అడగడం తప్పా అని ప్రశ్నించారు. తమ బిల్లులు చెల్లించకుండా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తే వచ్చే కొత్త సర్పంచులు తమకు బిల్లులు చెల్లించరని, దాంతో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాజీ సర్పంచులు చౌగాని భిక్షంగౌడ్, బారెడ్డి అశోక్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నారు. .

● నల్లగొండ సిటీ : అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచులు వెళ్తున్నారన్న సమాచారంతో మంగళవారం తెల్లవారు జామున కనగల్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం వ్యక్తిగత పూజీపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు అయిత గోని యాదయ్య, కడారి కృష్ణయ్య, పగిళ్ల యాదయ్య, బండమీది రాము, జొరేశి క్రాంతి శ్రీనివాస్, ఆదిమల్ల లింగయ్య, పుల్కారం మారయ్య, ఎంపల్లి సైదులు, చెన్నగోని రామచంద్రం ఉన్నారు.

● కట్టంగూర్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, దాసరి సంజయ్‌కుమార్‌ను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

● త్రిపురారం : పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, నాగలక్ష్మి, రాందాస్, సుశీల్‌నాయక్, హన్మంతునాయక్‌ను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

● కొండమల్లేపల్లి : మండలానికి చెందిన మాజీ సర్పంచులు జబ్బు యాదయ్య యాదవ్, రమావత్ రమేశ్‌నాయక్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ రూరల్ పోలీసులు

కట్టంగూర్ : మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

నేడు ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4: అనర్హులకు అడ్డదారిలో కల్పిస్తున్న ప్రమోషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మిర్యాలగూడ విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు టీజీ ఈఈ-327 యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రటకలో తెలిపారు. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై పలు ఆరోపణలు, విజిలెన్స్ ఫిర్యాదులు ఉన్నప్పటికీ స్థానిక ఉన్నతాధికారులు అతడికి ప్రమోషన్ ఇచ్చేందుకు లైన్‌క్లియర్ చేస్తున్నారని ఆరోపించారు. అనర్హులకు ప్రమోషన్లు నిలిపివేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

7న బుద్ధవనంలో త్రిపీటక పఠనోత్సవం

నందికొండ, ఫిబ్రవరి 4 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీ బుద్ధవనంలో మహాబోధి సొసైటీ సికింద్రాబాద్, అంతర్జాతీయ త్రిపీటక సంగాయన మండలి ఆధ్వర్యంలో ఈ నెల 7న త్రిపీటక పఠనం నిర్వహిస్తున్నట్లు బుద్ధవనం నిర్వాహకులు తెలిపారు. దక్షణ భారత దేశంలోనే తొలిసారిగా బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పరిక్షణ కోసం నిర్వహించే కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన 200 మంది బౌద్ధ భిక్షువులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యమం కోసం బుద్ధవనాన్ని వివిధ రంగుల లైట్లతో అలంకరిస్తున్నారు. కార్యక్రమానికి ప్రజలు, బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

కొనసాగిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

రామగిరి, ఫిబ్రవరి 4: ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా కొనసాగాయి. రెండవ రోజు రెగ్యులర్, ఒకేషనల్ విభాగంలో 3,074 మందికి గానూ 2,820 మంది హాజరుకాగా 255 మంది గైర్హాజరైనట్లు డీఐఈఓ దస్రూనాయక్ తెలిపారు.

ఎంజీయూ అధ్యాపకురాలికి ఓయూ డాక్టరేట్

రామగిరి, ఫిబ్రవరి 4: ఎంజీయూలో డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజిక్స్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శాంతకుమారికి ఓయూ డాక్టరేట్ అందించింది. 'నియోడియం గెడలోనియంను నికెల్ అండ్ జింక్ పెరైట్ల సంయోగం ద్వారా నానోపరేట్ల ధర్మాలు' అనే అంశంపై ఓయూ ప్రొఫెసర్ డి.రవీందర్ పర్యవేక్షణలో పరిశోధన చేసి గ్రంథం సమర్పిండంతో యూనివర్సిటీ వారు ఆమెకు పీహెచ్‌డీ అందించారు. డాక్టరేట్ పొందిన శాంతకుమారిని ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు.

అడవిదేవులపల్లి ఎంపీడీఓగా రమేశ్

ఎంపీడీఓ రమేశ్

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 4: అడవిదేవులపల్లి ఎంపీడీఓగా ఎం.రమేశ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీఓగా మోసిన్‌బిన్ అహ్మద్ పనిచేస్తుండగా మిర్యాలగూడ ఎంపీఓగా పనిచేస్తున్న రమేశ్‌కు పదోన్నతి కల్పించిన ప్రభుత్వం అడవిదేవులపల్లి ఎంపీడీఓగా పూర్తి బాధ్యతలు అప్పగించింది.

బీఆర్‌టీయూ ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ఆటో యూనియన్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 4: బీఆర్‌టీయూ ఆటో యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కలగోని యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షులుగా ఈదుళ్ల వెంకటేశ్, ఎండీ బాబా, అన్నబోయిన కేశవులు, ఎండీ చోటు నఫీజ్, నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్‌గా ముంత వెంకన్న, కనగల్ మండల ప్రెసిడెంట్‌గా రవిగౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం యూనియన్ కార్యవర్గం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యూనియన్ కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు మాతంగి అమర్, దేప వెంకట్‌రెడ్డి, కలగోని యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

బీసీ జనాభాపై తప్పుడు లెక్కలు మానుకోవాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీసీ సంఘం నాయకులు

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 4 : బీసీ జనాభాపై తప్పుడు లెక్కలు మానుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ జనాభాను తగ్గించి చూపారని పేర్కొంటూ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ పట్టణంలోని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి కుల గణనలో తప్పుడు లెక్కలు చూపడం దారుణమన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కరాచారి, కృష్ణమాచారి, లలితబాయి, లావుడ్య బాషానాయక్, కడ్తాల బాలు, ఆంజనేయులు, చారి, చంద్రమౌళి పాల్గొన్నారు.

లక్ష డప్పుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేశ్

నిడమనూరు : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పోలె డేవిడ్

మర్రిగూడ : ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్షల డప్పులు.. వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేశ్ మాదిగ కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మండలాధ్యక్షుడు మైలారపు రాజుమాదగ, అనుబంధ సంఘాల నాయకులు కురంపల్లి అశోక్ మాదిగ, ముళ్ల వెంకటయ్య, గ్యార యాదగిరి, బూడిద సురేశ్, గ్యార నర్సింహ, పోలేపల్లి రాము, అభిరామ్, దేవేందర్, శ్రీను, శివాజీ, శంకర్, సందీప్ పాల్గొన్నారు.

నిడమనూరు : హైదరాబాద్‌లోని ఎల్‌బీ.స్టేడియంలో ఈ నెల 7న నిర్వహించనున్న లక్ష డప్పులు, వేల గొంతుల మహా ప్రదర్శన వాల్‌పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ను ఎమ్మార్పీఎస్ నాయకుడు పోలె డేవిడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ చిన్న మాదిగ, బొజ్జ పుల్లయ్య మాదిగ, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఆదిమల్ల భాస్కర్, నాయకులు మోసాల శ్రీను, గన్నెపాక లక్ష్మణ్, కందుల వెంకటేశ్వర్లు, జన్నపాల రమేశ్, వింజమూరి కరుణాకర్, చిత్రం మల్లయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు

● కొత్తగా సరంపేట ఎంపీటీసీ స్థానం ఏర్పాటు

మర్రిగూడ, ఫిబ్రవరి 4 : మండలంలోని సరంపేట, కొట్టాల, మేటిచందాపురం గ్రామాలను కలిపి సరంపేట ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ జీసీ.మునయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని నామాపురం ఎంపీటీసీ స్థానం గట్టుప్పల మండలంలో విలీనం కావడంతో దాని పరిధిలోని గ్రామాల విషయంలో మండల ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలో మొదటగా 11ఎంపీటీసీ స్థానాలు ఉండగా అంతంపేట, నామాపురం గట్టుప్పల మండలంలో విలీనం కావడంతో 9 స్థానాలకు తగ్గాయి. ప్రస్తుతం కొత్తగా సరంపేటను ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయడంతో వాటి సంఖ్య 10కి చేరింది.

'దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి'

ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

రామన్నపేట, ఫిబ్రవరి 4 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న దేశవ్యాప్త నిరసనలో భాగంగా చేపట్టే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. నిరసన కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ మండలాధ్యక్షుడు గొరిగే సోములు, నాయకులు గొరిగే శేఖర్, మోటె వెంకన్న, మోటె రాజు, సత్తయ్య, మల్లయ్య, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

గోపరాజుపల్లి నుంచి దుప్పెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాలి : సీపీఎం

బీటీ రోడ్డు నిర్మించాలని నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

వలిగొండ, ఫిబ్రవరి 4 : మండలంలోని గోపరాజుపల్లి నుంచి దుప్పెల్లి వరకు మట్టి రోడ్డును బీటీగా మార్చాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని కోరారు. బీటీ రోడ్డు నిర్మించాలని మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి - దుప్పెల్లి గ్రామాల మధ్య మట్టి రోడ్డుతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎనుగుల నర్సింహ, ఎటెల్లి నర్సింహ, కందుల భిక్షం, రుద్రవెల్లి లింగయ్య, సలిగంజి నర్సింహ, రాజు, రాములు, రామలింగం, మత్స్యగిరి, చంద్రయ్య పాల్గొన్నారు

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

● ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర

వలిగొండ, ఫిబ్రవరి 4 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను విస్మరించాయన్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు ఉపాధి కల్పించేలా కేటాయింపులు లేవని, విద్యా, ఉద్యోగ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని తెలిపారు. యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, నాయకులు సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేశ్, పేరబోయిన మహేందర్, ఎండీ నయీమ్, సుద్దాల సాయికుమార్, మొగుళ్ల శేఖర్‌రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేశ్ పాల్గొన్నారు.

పాలడుగులో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి : సీపీఎం

తాసీల్దార్ రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మోత్కూరు, ఫిబ్రవరి 4 : మండలంలోని పాలడుగు గ్రామం నుంచి వెళ్తున్న జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సీపీఎం నాయకులు మంగళవారం తాసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ జాతీయ రహదారి కావడంతో వాహనాల రద్దీ బాగా ఉంటుందన్నారు. రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు దాటేందుకు స్కూల్ పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, సుమారు అర కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గం